# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY




జయశంకర్ జిల్లా పోలీస్ కార్యాలయ భవనం



- మధ్య పేజీలో



ప్రారంభోత్సవానికి సిద్ధమైన జయశంకర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం



# ప్రగతి పండుగకు సర్వం సిద్ధం

ప్రారంభోత్సవాలకు నేడు మంత్రి కేటీఆర్ రాక

- భూపాలపల్లి, పరకాల, తొర్రూరు, కొడకండ్లలో విస్తృత పర్యటన
- నాలుగు జిల్లాల్లో రూ.383 కోట్లతో అభివృద్ధి పనులు
- భూపాలపల్లిలో సిద్ధమైన సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం
- 1100మందికి దళితబంధు, 416 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, 4,500 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీకి ఏర్పాట్లు
- పరకాలలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఆర్డీవో, తహసీల్ కార్యాలయాలు ముస్తాబు
- తొర్రూరులో రూ.90 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- కొడకండ్ల మినీ టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన
- మూడు చోట్ల బహిరంగ సభల్లో పాల్గొననున్న రామన్న
- ఆయాచోట్ల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి
- సభలను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపు

ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. నాలుగు జిల్లాల్లో రూ.383 కోట్లతో పూర్తయిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సోమవారం రామన్న రానుండగా పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. తొలుత జయశంకర్ భూపాలపల్లిలో రూ.116కోట్లతో అత్యాధునిక హంగులతో సిద్ధమైన సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం 1100మందికి దళితబంధు, 416మందికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, 4,500మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి నియోజకవర్గ లబ్ధిదారులతో సభలో పాల్గొంటారు. ఆ తర్వాత పరకాల చేరుకొని రూ.114.65 కోట్లతో మున్సిపల్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలు, మిషన్ భగీరథ ఓఆర్‌హెచ్‌ఎస్ ట్యాంకులు, ఇంటర్నల్ పైప్‌లైన్స్ ప్రారంభోత్సవంతో పాటు పలు శంకుస్థాపనలు చేసి బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం తొర్రూరులో రూ.90.92కోట్లతో మున్సిపల్ ఆఫీస్, మినీ ట్యాంక్‌బండ్ సహా పలు పనులకు శంకుస్థాపన చేసి పాలకేంద్రం సమీపంలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. చివరగా కొడకండ్లకు వెళ్లి మినీ టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి శ్రీకారం చుడతారు. ఈమేరకు ఆయాచోట్ల ఏర్పాట్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి పరిశీలించి కేటీఆర్ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

*- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ)/తొర్రూరు/పరకాల*



భూపాలపల్లిలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

# మిన్నంటిన రెవెన్యూ సంబురం

- ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ప్రకటనపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం, మంగపేటలో బైక్ ర్యాలీలు
- పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ, సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు
- పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మి నర్సింహారావు

2

కేసీఆర్ సర్కారు ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయడంపై ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు మిన్నంటాయి. ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం మండలకేంద్రాల్లో, మంగపేట మండలం రాజుపేటలో బైక్‌లతో భారీ ర్యాలీలు, డీజే సౌండ్‌కు నాయకులు, కార్యకర్తలు నృత్యాలతో హోరెత్తించారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచి సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. ఏటూరునాగారంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మిర్సింహారావు పాల్గొని ములుగు అభివృద్ధికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

*- ఏటూరునాగారం, అక్టోబర్ 8*



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మినర్సింహారావు



ఏటూరునాగారంలో నృత్యం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

## ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా పోచంపల్లి

- బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమన్వయానికి నియామకం
- బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం



IV

## ఏటూరునాగారానికి ఫైర్ స్టేషన్

- మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రూ.3.46కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు
- 34 రెగ్యులర్ పోస్టులతో ఏర్పాటు
- తగ్గనున్న అగ్ని ప్రమాదాలు
- నెరవేరిన ఏజెన్సీ వాసుల కోరిక

6